కల్తీ..కల్తీ..కల్తీ

-నగరవాసులన్ని వణికిస్తున్న నాసిరకం ఆహారం
-బయట ఫుడ్ తినాలంటే జంకుతున్న జనం
-ఫుడ్‌సేఫ్టీ దాడులు జరగుతున్నా ఆగని కల్తీ
-తాజాగా కలుషిత ఆహారం
- ఒకరు మృతి, 50మందికి అస్వస్థత

హైదరాబాద్, అక్టోబరు 28,ప్రభాతవార్త: ప్రపంచ వ్యాప్తంగా చారిత్రకంగా, సాంస్కృతింగా ఎంతో గుర్తింపు దక్కించుకున్న హైదరాబాద్ మహా నగరం ఆహారం విషయంలో అభాసుపాలువుతుంది. భాగ్యనగరంలో ఆహారకల్తీకి అడ్డూ అదుపు లేకుండా పోతుంది. ఇప్పటికే నేషనల్ క్రైం రికార్డు బ్యూరో గణాంకాల ప్రకారం ఆహార కల్తీలో మొదటిస్థానంలో ఉన్న హైదరాబాద్ ఆహార ప్రియకులకు సుచి, శుభ్రతతో కూడిన ఆహారాన్ని అందించలే చెడ్డపేరు తెచ్చుకుంటుంది. ఈపరిస్థితి మార్చేందుకు జిహెచ్ఎంసి, రాష్ట్ర ఆహార భద్రత విభాగం నగరంలో ప్రత్యేక డ్రైవ్ చేపడున్నా ఎక్కడో ఒకదగ్గర నిత్యం కల్తీ ఆహారం కేసులు బయటపడుతూనే ఉన్నాయి. తాజాగా బంజారాహిల్స్ పరిధిలోని నందినగర్‌లో మోమోస్ తిని ఓమహిళా మృతి చెందగా సుమారు 50మంది అస్వస్థకు గురయ్యారు. బాధితుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నందినగర్ ,సింగాడకుంట బస్తీ, గౌరీశంకర్ కాలనీలో శుక్రవారం జరిగిన సంతలో మోమోస్ విక్రయించారు. సింగాడకుంట బస్తీకి చెందిన రేష్మబేగం (31)తో పాటు ఆమె పిల్లలు, ఆయా బస్తీల్లోని సుమారు 50మంది వీటిని తిన్నారు. వీరందిరికీ శనివారం నుంచి వాంతులు, వీరేచనాలు ప్రారంభమయ్యాయి. దీంతో బంజారాహిల్స్ చుట్టపక్కల ప్రాంతాల్లోని పలు ఆసుపత్రుల్లో చేరారు. వీరిలో కొందరు పరిస్థితి విషమంగా ఉంది. రేష్మాబేగం ఆరోగ్య పరిస్థితి విషయ మించడంతో నిమ్స్ ఆసుపత్రికి వెళ్లే క్రమంలో ఆమె మృతిచెందారు. దీంతో బాధి త కుటుంబసభ్యులు ఫిర్యారు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేయగా అక్కడ మోమోస్ తిన్న వారిలో సుమారు 50 మంది అస్వస్థకు గురైనట్లు గుర్తించారు. దీంతో మోమోస్ విక్రియంచిన ఇద్దరిని పోలీసులు అదు పులోకి తీసుకున్నారు. దీంతొ బాధితుల కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయిస్తున్నారు. మోమోస్‌తోపాటు ఇచ్చే మయోనైజ్, మిర్చిచట్నీ కలుషితమై ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

బిర్యానీలో సైతం..

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌గా నిలిచే బిర్యానీలో కూడా నాణ్యత రోజురోజుకు తగ్గిపోతుంది. నాసిరకమైన పదార్థాలతో కూడిన రంగులు కలపడం వల్ల చాలాచోట్ల బిర్యానీ కల్తీఅవుతున్నట్లు తనిఖీల్లో బయపటపడుతుంది. తందూరి చికెన్ ,చికెన్ 65 లాంటి మాంసాహార వంటకాలకు దూరంగా ఉంటేనే మంచిదని ఆహార భద్రతా విభాగం సూచిస్తుంది. వంట చేసే ప్రాంతాల్లో ఎలాంటి శుభ్రత, పాటించడం లేదని, దుర్గంధంతో కూడిన వంట గదులు, అపరిశుభ్రంగా వడ్డించే గిన్నెలు , వాటిపై కుప్పలు కపుప్పలుగా బొద్దింకలు పారడం వంటికి టాస్క్‌ఫోర్స్ తనిఖీల్లో బయటపడుతుంది. వండిన ఆహార పదార్థాలను సైతం ఫ్రిజ్‌లలో ఉంచి ఆర్డర్లు వచ్చినప్పుడు వేడిచేసి మసాలాలు కలిపి ఇస్తున్నట్లు తనిఖీల్లోగుర్తించారు.

అత్యాశతో...

డబ్బులు ఎక్కువగా సంపాదించాలనే అత్యాశతో కొందరు వ్యాపారులు జనాల అరోగ్యాన్ని పాడు చేస్తున్నారు. హైదరాబాద్ సిటీలో కల్తీ ఆహారం తయారు చేస్తున్న వారిపై అధికారులు ఉదాసీనంగా వ్యవరహిస్తున్నారన్న ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. వ్యాపారులు ఇస్తున్న మామూళ్లను తీసుకుని ..నామమాత్రపు తనిఖీలు చేసి చేతులు దులుపు కుంటున్నారని పలువురు నగర వాసులు మండిపడుతున్నారు. ఇక స్ట్రీట్ ఫుడ్, చిన్న చిన్న టిఫిన్ సెంటర్ల లో నాణ్యత పరిశీలించే దిక్కు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆహార పదార్థాలకోసం ఏనూనెల వాడుతున్నారో ..ఎన్ని సార్లు వేడిచేసిన నూనె ఉపయోగిస్తున్నారో కూడా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీనివల్ల బయట తినేవారు డబ్బులు చెల్లించి మరీ అనారోగ్యాన్ని కొనితెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు. ఏవో కొన్ని హోటళ్లు ,రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించడం..నాసిరకం ఫుడ్, అపరిశుభ్రత, కల్తీ ప్రొడక్ట్ కనిపిస్తే నోటీసులు ఇవ్వడం..నామమాత్రపు ఫైన్ విధించి వదిలేయడం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనివల్ల ఆహారం కల్తీచేసే వారికి భయం లేకుండా పోతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

షాట్‌సర్క్యూట్‌తో భారీ అగ్నిప్రమాదం

-ఇద్దరికి గాయాలు -టపాసులు కాలిపోవడంతో రూ.లక్షల్లో నష్టం

టపాసుల కాలిపోయిన ప్రమాదస్థలాన్ని పరిశీలించిన ఆర్‌డిఓ మహిపాల్‌రెడ్డి,తహాసిల్దార్ ప్రేమ్‌కుమార్‌లు

టపాసులు కాలిపోయి చెలరేగిన కీలల దృశ్యం

గోషామహల్,అక్టోబర్ 28ప్రభాతవార్త: హన్‌మాన్‌టేకిడిలోని పారాస్ టపాసుల దుకాణంలో అదివారం రాత్రి షాట్ సర్క్యూట్ మూలంగా భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈసంఘటనలో టపాసుల దుకాణం ప్రక్కనే ఉన్న తాజా హోటల్‌లో పనిచేస్తున్న ఇద్దరు మహిళాలకు తీవ్రగాయాలకు గురయ్యారు. ఈసంఘటన సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు,స్థానికుల కథనం ప్రకారం... గురుమిత్‌సింగ్ (45) హన్‌మాన్‌టేకిడిలో దీపావళి సందర్భంగా టపాసుల షాపును పెట్టారు. ఆదివారం రాత్రి 10గంటల సమయంలో అకస్మాత్తుగా టపాసుల షాపు నుంచి పొగ రావడంతో వ్యాపించి క్షణాలలో మంటలంటుకుని ఎగిసిపడ్డాయి. కొనుగొలు కోసం వచ్చిన వారు పసి కట్టి ఉరుకులు. పరుగులు పెట్టారు. ముఖ్యంగాపరాస్ టపాసుల షాపుకు ఎలాంటి అనుమతులు లేవని పోలీసులు తెలిపారు. ప్రమాదం వార్తను తెలుసుకున్న అగ్నిమాపక దళం సంఘటనాస్థలానికి చేరుకుని ఫైరింజన్ల ద్వారా నీళ్ల విరజి మ్మి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. షాపు ముందు ఉన్న ద్విచక్ర వాహనాలు పూర్తి దగ్ధమయ్యాయి. ఇటీవల పెట్టిన హోటల్ తాజా పూర్తి మంటలంటుకుని కాలిపోయాయి. ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. దీనికితోడు జిహెచ్ఎంసి, అగ్నిమాపక విభాగం, స్థానిక పోలీసులు, ట్రాఫిక్ పోలీసుల అనుమతి తీసుకుకోకుండా నియమ నిబంధనలను ఉల్లఘీంచిటపాసుల షాపును పెట్టినట్లు ఆర్‌డిఓ, తహసిల్దార్ విచారణలో తేలింది. టపాసుల షాపుకు కనీసం పార్కింగ్ స్థలంలేకపోవడం గమాన్హార్హం ఈ ప్రమాదంలో హోటల్ తోపాటు వినియోగదారుల వాహనాలు మంటలంటుకుని కాలిపోయాయి. హోటల్ భవనానికి అనుకుని మరో భవనం ఉండటం మూలంగా ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. ఉరుకులు పరుగులు పెట్టారు. దట్టమైన పొగతో మహిళలు తీవ్ర ఆస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతంఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

అనుమతులు లేకుండా టపాసులు ఎలా అమ్మకాలు చేస్తారు : ఆర్.డి.ఓ మహిపాల్‌రెడ్డి...

హన్‌మాడిటేకిడి ప్రాంతంలో పారాస్ టపాసుల అమ్మకాల షాపు మంటలంటుకుని కాలి దగ్ధమయైన ప్రాంతంతోపాటు, హోటల్‌ను కూడా హైదరాబాద్ జిల్లా ఆర్.డి.ఓ మహిపాల్‌రెడ్డి, నాంపల్లి తహాసిల్దార్ ప్రేమ్‌కుమార్ తో కలిసి పరిశీలించారు. మంటలు ఎలా అంటుకున్నాయి. అడిగి తెలుసుకున్నారు. పారాస్ పేరిట టపాసుల దుకాణం నిర్వహిస్తున్న వ్యక్తికి ప్రభుత్వ విభాగాలైన జిహెచ్ఎంసి, అగ్నిమాపక శాఖ, పోలీసులు విభాగాల నుంచి ఎలాంటి అనుమతులు లేవన్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పూర్తిగా పరిశీలించన అనంతరం నివేధికను తయారు చేసిహైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ శెట్టికి అందచేస్తామన్నారు. ప్రమాదకరమైన టపాసులు కావడంతో భద్ర చర్యలు తీసుకోవాల్సిన అవసరం భాద్యత ఎంతైనా ఉందన్నారు. పోలీసు విభాగానికి శాఖ పరమై చర్యలు తీసుకోవాల్సింది ఆదేశాలు జారీ చేస్తామన్నారు.

విచ్చల విడిగా టపాసుల అమ్మకాలకు అనుమతులు....

దీపావళి పండుగను పురస్కరించుకుని టపాసుల విక్రయదారులు అఫ్జల్‌గంజ్, బేగంబజార్, మంగళహాట్, సుల్తాన్ బజార్, కుల్సుంపురా పోలీసు స్టేషన్ల పరుధుల్లో టపాసుల షాపులు పెట్టుకోవడానికి పోలీసులు స్టేషన్ల చుట్టు తిరుగుతున్నారు. ఉస్మాన్‌గంజ్, సిద్ధింబర్‌బజార్, రాకేట్ గ్రౌండ్, పురానాపూల్, ఎగ్జిబిషన్ గ్రౌండ్, కోఠి ప్రాంతాలల్లోటపాసుల అమ్మకాలకు స్థానిక పోలీసులు అనుమతులు ఇస్తున్నారు. ఇక్కడ ఫైరింజన్‌శాఖ, జిహెచ్ఎంసి, విద్యుత్‌శాఖ అనుమతులతోపాటు స్థానికుల నో అబ్జెక్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. కూడా తప్పని సరి అవుతుంది. కాని పోలీసు అనుమతులు తీసుకుని షాపులను ఏర్పాటు చేసుకుంటారు. ఆప్రాంతంలో నీళ్లడ్రమ్ములు, ఇసుక పెట్టుకోవాల్సి ఉంటుంది. ముందు జాగ్రత్త చర్యగా అక్కడ ఉంచుకోవాల్సి ఉంటుంది.

వెంగళరావునగర్‌లో పర్యటించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

ప్రభుత్వ స్థలాలను పరిరక్షించే దిశగా హైడ్రా పనిచేస్తుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. సోమవారం వెంగళరావునగర్ ప్రాంతంలో జిహెచ్ఎమ్‌సి టౌన్ ప్లానింగ్ రెవెన్యూ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. వెంగళరావునగర్ ప్రధాన రహదారిలోని శ్రీ రామంజనేయ స్వామి దేవాలయం ఆనుకుని ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. అక్కడి స్థలం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా స్థానిక కార్పోరేటర్ దేదిప్య విజయ్‌కుమార్ ఖాళీ స్థలంలో గ్రీన్ పార్కు ఏర్పాటు చేయాలని ఆ స్థలంలో అక్రమంగా

నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని కమీషనర్‌ను కోరారు. అందుకు ఆయన పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి తగు చర్యలు తీసుకుంటున్నానని పేర్కొన్నారు.

హైదరాబాద్ వార్త

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

-డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబరు 28,ప్రభాతవార్త: ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈమేరకు శనివారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి నగరం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి డిప్యూటీ మేయర్ ఉన్నతాధికారులతో కలిసి విజ్ఞప్తులు స్వీకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారానికి సూచలను చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఆయా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఎలాంటి జాప్యం లేకుండా సమస్యను పరిష్కరించి సంబంధిత అర్జీదారులకు తెలియజేయాలని, పరిష్కారం కానట్లయితే అందుకు గల కారణాలను లిఖిత పూర్వకంగా తెలియ జేయాలని అధికారులకు సూచించారు. ఫోన్‌ఇన్ ప్రోగ్రాం ద్వారా నాలుగు విన్నపాలు రాగా సంబంధిత అధికారులకు పరిష్కారానికి పంపించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, యాదగిరి రావు, చంద్రకాంత్‌రెడ్డి, పంకజ, సత్యనారాయణ, సిసిపి శ్రీనివాస్, అడిషనల్ సిసిపి గంగాధర్, చీఫ్ వెటర్నరీ అధికారి డా.అబ్దుల్ వకీల్ ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి

అధికారిపై చర్యలు తీసుకోవాలని పెట్రోల్ పోసుకని నిరసన..

జిహెచ్ఎంసి ప్రజావాణిలో అధికారుల తీరును నిరసనగా ఒవ్యక్తి పెట్రోల్ పోసుకున్నాడు. రాంనగర్‌కు చెందిన అనిల్ ముషీరాబాద్‌కు చెందిన ఏసిపి దేవేందర్ లంచం తీసుకుని తనకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆందోళన చేశారు. ఏసిపిని వెంటనే సస్పెండ్ చేయాలని అధికారులపై చర్యలు తీసుకుంటేనే బయటకు వెళ్తానంటూ నిరసన వ్యక్తం చేశారు. దీంతో వెంటనే అప్రమత్తమైన విజిలెన్స్ అధికారులు నిరసన వ్యక్తం చేస్తున్న అనిల్‌ను అడ్డుకున్నారు.

బుచ్చమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన కెటిఆర్

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

కూకట్‌పల్లి నల్లచెరువులో హైడ్రా కూల్చివేతలు చేపట్టడంతో తమ ఇంటికి ఎక్కడ కూల్చివేస్తారేమోనన్న భయంతో గత నెల 27వ తేదీన బుచ్చమ్మ అనే మహిళ ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన తెలిసిందే.. కాగ సోమవారం బుచ్చమ్మ కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుచ్చమ్మ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు అర్థంపర్థం లేకుండా అనాలోచితంగా గుడ్డెద్దు చేలో పడినట్లు ఇష్టం వచ్చినట్లు నల్లచెరువులో కూల్చివేతలు చేపట్టారని ఆరోపించారు. హైడ్రా అనే బ్లాక్‌మెయిల్ సంస్థను పేదల మీదికి ఉసిగొల్పి నోటీసులు ఇవ్వకుండానే ఇళ్లను కూల్చివేస్తామంటూ భయానక వాతావరణాన్ని సృష్టించి, కూల్చివేతల సమయంలో చిన్న పిల్లల పుస్తకాలు తీసుకుంటామంటే కూడా వారికి సమయం ఇవ్వకుండా నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడం ఎంతవరకు సమంజమసని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎక్కడ నా ఇల్లు ఎప్పుడు కూలగొడతారో అన్న భయంతో బుచ్చమ్మ మూడు రోజులపాటు ఆందోళన చెంది ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. ఎంతో కష్టపడి తన బిడ్డల కోసం ఇల్లు కట్టించింది ఆమె కుటుంబాన్ని చూస్తే తనకు బాధేస్తుందన్నారు. ప్రభుత్వమే పర్మిషన్లు ఇచ్చి టాక్సీలు కట్టించుకుని తిరిగి ఇండ్లను కూల్చివేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. హైడ్రా కారణంగానే బుచ్చమ్మ బలవన్మరణానికి పాల్పడిందన్నారు. బుచ్చమ్మది ఆత్మహత్య కాదని హైడ్రా అనే అరాచక సంస్థతో రేవంత్‌రెడ్డి చేయించిన హత్య అని ఆయన ఆరోపించారు. హైదరాబాద్ ప్రజలందరికీ బిఆర్ఎస్ ఎపార్టీ అండగా ఉంటూ న్యాయం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలన చేస్తుందన్నారు. ఎన్నో హామీలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కడతామని, ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇస్తామని ప్రగల్భాలు పలికారు. ఇప్పటివరకు ఏ ఒక్క ఇలున్ల కట్టలేదు కానీ ఎన్నో ఇల్లు కూలగొడుతున్నారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. హైడ్రాతో ఆర్థిక మంత్రికి ఏంటి సబంధం ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాడు, బిల్లర్ల పేరు చెప్తాడు, ఎందుకు ఇదంతా బ్లాక్మెయిల్ దందాన నీ మంత్రులు, నీ తమ్ములకు ఇదే దందాన అని ప్రశ్నించారు. పెద్ద పెద్ద బిల్డర్లను బెదిరించి వాళ్ల దగ్గర దందా చేసి చందాలు వసూలు చేయడం కోసమే నీ ప్రభుత్వం పని చేస్తుందని ఆరోపించారు. గరీబోళ్ల పొట్ట కొట్టే ప్రభుత్వ చర్యలపై పోరాడుతూ న్యాయపోరాటం చేస్తూ వారికి అండగా ఉంటామని అన్నారు. హైదరాబాద్ ప్రజలు తమకు ఓటు వేసినందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పగ, కసి పెంచుకుందని కచ్చితంగా ఈ ప్రభుత్వంపై అందరం తిరగబడాల్సిన అవసరం వచ్చిందన్నారు. బుచ్చమ్మ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులు పాల్గొన్నారు.

బుచ్చమ్మ కుటుంబాన్ని ఓదారుస్తున్న కేటీఆర్

నగరంలో భారీ శబ్దం వచ్చే టపాసులపై నిషేధం

పంజగుట్ట, అక్టోబర్ 28 ప్రభాతవార్త: భారీశబ్దం వచ్చే టపాసులు కాల్చడంపై నిషేధం విధిస్తూ హైదరాబాద్ పోలీసులు నిర్ణయం తీసుకున్నారు. దీపావళి రోజున భహిరంగ ప్రదేశాలు, రోడ్లపై అధిక ధ్వని పుట్టించే క్రాకర్లను పేల్చడాన్ని నిషేదిస్తూ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. రాత్రి 8 గంటల నుంచి10 గంటల వరకు మాత్రమే క్రాకర్లను పేల్చడానికి అనుమతులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. ఆదేశాలను ఉల్లంఘించినవారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేరాల నివారణలో సిసి కెమెరాల పాత్ర కీలకం

-ఎసిపి జయపాల్‌రెడ్డి

సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న చిలకలగూడ డివిజన్ ఏసీపీ జయపాల్‌రెడ్డి తదితరులు

సికింద్రాబాద్, అక్టోబర్ 28 ప్రభాతవార్తః నేరాలను నివారించడంలో, జరిగిన నేరాలను పరిష్కరించడంలో సీసీ కెమెరాలు ఎంతోగానో ఉపయోగపడతాయని చిలకలగూడ డివిజన్ ఏసీపీ జయపాల్‌రెడ్డి తెలిపారు. గాంధీ ఆస్పత్రిలో నూతనంగా 28 సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యమవుతుందని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటులో చొరవ చూపిన గాంధీ ఆస్పత్రి సూపరింటెండెండ్ ప్రొ.రాజకుమారిని జయపాల్‌రెడ్డి అభినందించారు. అనంతరం గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రొ.రాజకుమారి మాట్లాడుతూ గాంధీ ఆస్పత్రిలో వైద్యులపై జరుగుతున్న దాడుల నేపద్యంలో సీసీ కెమెరాల ఆవశ్యకత పెరిగిందన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలతో కలిపి మొత్తం 148 సీసీ కెమెరాలు ఏర్పాట్లు జరుపుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో చిలకలగూడ ఇన్స్‌స్పెక్టర్ అనుదీప్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్‌కుమార్, ఆర్ఎంఓ 1 డాక్టర్ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికొక రక్తదాతైనా ఉండాలి

- రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్

యంగ్ ఇండియన్ సేవాపురస్కారాలను అందజేస్తున్న సజ్జనార్, బీరప్ప, బాలు, శ్రీనివాసరావు తదితర అతిథులు

నాంపల్లి, అక్టోబరు 28 ప్రభాతవార్త : అత్యవసర పరిస్థితుల్లో ఈ ఆ గ్రూప్‌ల రక్తం కావాలని ప్రతీచోటా స్నేహితులను, చుట్టాలను, అందర్నీ అడగడం చూస్తూనే ఉన్నామని, కానీ ఎవరికివారు రక్తదానం చేయాలన్న సామాజిక బాధ్యతను మరచిపోతున్నారని, ప్రతీ ఇంటికొక రక్తదాతైనా ఉండాలని, విధిగా రక్తదానం చేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.సి.సజ్జనార్ పిలుపునిచ్చారు. సమాజం, పరిజ్ఞానం నానాటికి ఎంతో అభివృద్ధి చెందుతున్నా ఇప్పటికి రక్తదానం విషయంలో చాలామందికి ఇంకా ఎన్నో అపోహలున్నాయని, వాటిని నివృత్తిచేసి అవగాహన పెంచి రక్తదాన దిశ అడుగులు వేయించాల్సిన బాధ్యత వాలంటీర్లపై ఉందన్నారు. యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో జరిగిన జాతీయ అవార్డుల ప్రదాన్సోవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విసి.సజ్జనార్ గౌరవ అతిథులు డా. ఎన్. బీరప్ప, ఏలూరు శ్రీనివాసరావు, ఎస్.వెంకటపుల్లయ్య, జె.బాలు తదితరులతో కలిసి పలువురికి యంగ్ ఇండియన్ సేవా పురస్కార్-2024ను ప్రదానం చేసి అభినందించి ప్రసంగించారు. డోనార్స్ క్లబ్ ఈ సంవత్సరకాలంలో 25వేల పైచిలుకు యూనిట్ల రక్తాన్ని సేకరించడం హర్షణీయమని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు జె.బాలు, వినోద్, మహేందర్‌రెడ్డి, కార్యనిర్వాహక సభ్యులు, సిబ్బందిని అభినందిస్తూ వీరు కొవిడ్ సమయంలో చేసిన మహత్తర సామాజిక సేవలను గుర్తుచేశారు. మున్ముందు కూడా మరింతగా తమ సేవలను కొనసాగించి అత్యవసర పరిస్థితుల్లో అవసరమయ్యే రక్తాన్ని అందించే దిశలో కృషిచేయాలని సూచించారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

ముషీరాబాద్, అక్టోబర్ 28,ప్రభాతవార్త : అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ డి.రాజు తెలిపిన వివరాల ప్రకారం జనగాం బాలు (32) సేల్స్‌మెన్ గా పనిచేస్తూ కవాడిగూడలోని ముగ్గ బస్తీలో నివసిస్తున్నాడు. ఆదివారం సాయంత్రం బాలు ఆత్మహత్య చేసుకుని మృతి చెందటంతో అతని అక్క చంద్రిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. చంద్రిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు గాంధీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సేవా కార్యక్రమాల్లో వాసవీ క్లబ్‌లు ముందంజ : రమేష్ గుప్తా

వనస్థలిపురం అక్టోబరు28,ప్రభాతవార్త : సామాజిక సేవా కార్యక్రమాల్లో వాసవి క్లబ్‌లు ముందంజలో ఉండడం అభినందనీయమని వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ గుడిపల్లి రమేష్ పేర్కొన్నారు. వనస్థలిపురంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో గల కాన్ఫరెన్స్ హాల్ లో రీజన్ చైర్‌పర్సన్స్ నరసింహులు, శ్యామ్ సుందర్ రావుల ఆధ్వర్యంలో నిర్వహించిన లక్ష్మి నరసింహ సేవా పురస్కార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసారు. గత నాలుగు ఏళ్లుగా ఆయా క్లబ్‌లు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆయన సమీక్షించారు. సేవా కార్యక్రమాలలో ముందున్న క్లబ్‌లను అభినందించి, అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విట్ట దూరయ్య, డొంతు పాండు రంగయ్య, బాదం కళావతి, మర్యాల చంద్రమౌళి గుప్తా, అల్లాడి పరమేష్, వినయ సంతోష, అత్తులూరి మల్లికార్జున రావు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ

-ర్యాలీలో పాల్గొన్న ఎసిపి కాశిరెడ్డి

పోలీసు అమరవీరుల దినోత్సవం సైకిల్ ర్యాలీ

వనస్థలిపురం అక్టోబరు28,ప్రభాతవార్త : పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా వనస్థలిపురం డివిజన్ పోలీసులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. వనస్థలిపురం డివిజన్ కార్యాలయం నుండి పనామ చౌరాస్త ,సుష్మ టాకీస్, ఆటోనగర్, రైతు బజార్, గణేష్ టెంపుల్ మీదుగా డివిజన్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వనస్థలిపురం ఎసిపి కాశిరెడ్డి, వనస్థలిపురం ఇన్స్‌పెక్టర్ సి.హెచ్ శ్రీనివాస్, హయత్ నగర్, అబ్దుల్లాపూర్ మెట్ ,మీర్‌పెట్‌ల ఇన్స్‌పెక్టర్‌లు, ఐలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సామనగర్‌లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి : కార్పొరేటర్

జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న లచ్చిరెడ్డి

వనస్థలిపురం అక్టోబరు28,ప్రభాతవార్త : బిఎన్ రెడ్డి నగర్ డివిజన్‌లోని సామ నగర్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో కాలనీ ప్రతినిధులు జిఎచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సామ నగర్‌లో రోడ్డు, విధీ దీపాలు, పార్కుల అభివృద్ధికి నిధులను మంజూరు చేయాలని లచ్చిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో యాదగిరి రెడ్డి, సతీష్ రెడ్డి, వెంకటేశ్వర్లు, అంజన్ కుమార్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

-కార్పొరేటర్ సుజాత నాయక్

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సుజాత నాయక్

వనస్థలిపురం అక్టోబరు28,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి హస్తినాపురం డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నానని కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని మంద మల్లమ్మ జంక్షన్ వద్ద కోటి పది లక్షల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మంద మల్లమ్మ జంక్షన్ వద్ద వాహనదారులు ,ప్రజలు ఇబ్బందులు పడకుండా పనులు చేపడుతున్నామన్నారు. పుట్‌పాత్‌లు ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పుట్‌పాత్ నిర్మాణపు పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. ప్రజలు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సుంకర రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ల సమస్యలను పరిష్కరించాలి

-కూరెళ్ల మహేష్ కుమార్

విద్యా కమిషన్ చైర్‌పర్సన్ ఆకునూరి మురళికి వినతిపత్రం అందజేస్తున్న కూరెళ్ల మహేష్ కుమార్ తదితరులు

మలక్‌పేట్ అక్టోబరు28,ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్ల గురుకులాలోని సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ల మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు తెలంగాణ విద్యా కమిషనర్ చైర్‌పర్సన్ ఆకునూరి మురళికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. గత ఏడు సంవత్సరాల నుంచి గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లకు మేస్ చార్జీలు పెంచకపోవడం వల్ల విద్యార్థులు శారీరక, మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న మేస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లు, సొంత భవనాల గురించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించాడానికి కృషి చేయాలని ఆయన కోరారు.

హష్ ఆయిల్‌ను విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు

మలక్‌పేట్ అక్టోబరు28,ప్రభాతవార్త : హష్ ఆయిల్‌ను విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను మలక్‌పేట ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్స్‌పెక్టర్ గోపాల్ తెలియజేసిన కథనం ప్రకారం...మలక్‌పేటకు చెందిన మాణిక్యప్ప, అంబర్‌పేటకు చెందిన దుర్గాప్రసాద్‌లు హష్ ఆయిల్‌ను విక్రస్తున్నారని విశ్వసనీయ సమాచారం అందడంతో ఎక్సైజ్ పోలీసులు సలీం నగర్‌లో వారిద్దరిని అదుపులో తీసుకుని వారి వద్ద నుంచి 180 గ్రాముల హష్ ఆయిల్‌ను స్వాధీన చేసుకుని ఇద్దరిని కోర్టుకు తరలించినట్లు ఇన్స్‌పెక్టర్ గోపాల్ తెలిపారు. నిందితులిద్దరూ అరకు, వైజాగ్, తదితర ప్రాంతాలలో హష్ ఆయిల్‌ను కొనుగోలు చేసి నగరంలో విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలియజేశారు.

రామంతాపూర్ మార్కండేయ ఆలయ ముఖ ద్వారానికి భూమి పూజ

ఉప్పల్, అక్టోబరు 28 ప్రభాతవార్త : రామంతాపూర్ ఇందిరానగర్‌లోని మార్కండేయ శివాలయం ముఖ ద్వారానికి సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి భూమి పూజ నిర్వహించారు. మార్కండేయ ఆలయం కమిటి అధ్యక్షుడు చిక్క సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గుండ్ల రవికుమార్, కోశాధికారి గజం మురళీ, చైర్మన్ జన్ను వెంకటయ్య, సలహాదారులు రామనర్సయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొని భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మార్కండేయ ఆలయం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఆలయం ముఖ ద్వారం త్వరగా నిర్మించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటి వైస్ చైర్మన్ వనం యాదగిరి, బిఆర్ఎస్ నేతలు గంధం

రామంతాపూర్‌లో మార్కండేయ ఆలయం కమాన్‌కు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

నాగేశ్వర్‌రావు, ఆలే రమేష్, బిజెపి నేతలు బండారు వెంకట్రావ్, నారాయణదాసు, కాంగ్రెస్ పార్టీ నేతలు తౌఫిక్, రఫీక్, వల్లపు శ్రీకాంత్‌యాదవ్, ఉపేందర్‌రెడ్డి, నామ్ రాజిరెడ్డి, గరిక సుధాకర్, సందీప్, భాస్కర్; సతీష్‌గౌడ్, సాయి, శోభ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ డివిజన్లలో అభివృద్ధి పనులకు మేయర్ శ్రీకారం

సరూర్‌నగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన 23, 24 డివిజన్లలో కొత్తగా చేపట్టిన అభివృద్ధి పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్లు రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, ఏనుగు రాంరెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ కాలనీవాసులతో కలిసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా 23వ డివిజన్ మారుతీనగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అదే విధంగా 24వ డివిజన్ విశాఖనగర్, ఆర్‌విఆర్ కాలనీల్లో సిసి రోడ్ల నిర్మాణానికి సంబంధించిన పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో డిఇఇ జ్యోతిరెడ్డి, ఎఇఇ వినీల్‌గౌడ్, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, నాయకులు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన బడంగ్‌పేట్ మేయర్ పారిజాత

మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన పారిజాత

కాగా సోమవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తన కుమారుడైన యువజన కాంగ్రెస్ నాయకుడు చిగిరింత దయాసాగర్‌రెడ్డితో మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

బడంగ్‌పేట్ కార్పొరేషన్ కొత్త కమిషనర్‌గా సరస్వతి

బాధ్యతలు చేపట్టిన అనంతరం కలెక్టర్ శశాంకను కలిసిన బడంగ్‌పేట్ కమీషనర్ సరస్వతి

సరూర్‌నగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమీషనర్‌గా పి.సరస్వతి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆలంపూర్ మున్సిపాలిటీ కమీషనర్‌గా పని చేస్తూ ఆమె ఇక్కడకు బదిలీపై వచ్చారు. గతంలో ఆమె ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆదిభట్ల మున్సిపల్ కమీషనర్‌గా ఆ తర్వాత సచివాలయంలో అక్కడ నుండి వరంగల్ జిల్లా తొర్రూర్ మున్సిపల్ కమీషనర్‌గా పని చేశారు. అయితే బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌గా పని చేసిన జి.రఘును సిడిఎంఎ కార్యాలయానికి బదిలీ చేశారు. సోమవారం ఉదయం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు వెళ్ళి అక్కడ కలెక్టర్ శశాంక, అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు.

ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు సహకరించాలి : కమిషనర్ సరస్వతి

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కొత్త కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ కార్పొరేషన్‌కు చెందిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజలు కార్పొరేషన్ అభివృద్ధి విషయంలో సహకరించాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి విషయంలో తన శాయశక్తులా కృషి చేస్తామని ఆమె స్పష్టం చేశారు.

మీర్‌పేట్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా జ్ఞానేశ్వర్

సరూర్‌నగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమీషనర్‌గా ఆర్.జ్ఞానేశ్వర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో మెప్మా అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ఆయనను మీర్‌పేట్‌కు బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం ఆయన మీర్‌పేట్‌కు వచ్చి కొత్త కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. అయితే మీర్‌పేట్‌లో కమీషనర్‌గా పని చేస్తున్న చంద్రశేఖర్ ఘట్కేసర్ మున్సిపాలిటీకి కమీషనర్‌గా బదిలీపై వెళ్లారు. కాగా మొదట్లో పంచాయతీ రాజ్ శాఖలో కార్యదర్శిగా పని చేసిన జ్ఞానేశ్వర్ మున్సిపల్ విభాగంలోకి మెర్జ్ అయి ఆ తర్వాత పదోన్నతులపై కమీషనర్ స్థాయి వరకు వచ్చారు. జిల్లెలగూడ, మీర్‌పేట్, బడంగ్‌పేట్, తుక్కుగూడ మున్సిపాలిటీల్లో ఆయన గతంలో కమీషనర్‌గా పని చేసిన అనుభవం ఉంది.

కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేస్తా: జ్ఞానేశ్వర్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని నూతన కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన జ్ఞానేశ్వర్ తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో ప్రజాసమస్యలను పరిష్కరించి కార్పొరేషన్‌ను అభివృద్ధిపరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు

ఎల్.బి.నగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: ఆర్కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీలో నూతనంగా నిర్మించిన సాయిబాబా దేవాలయంలో చైతన్యపురి ఇన్స్పెక్టర్ వేంకటేశ్వర రావు, ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపాల్‌రెడ్డి, తలాటి రమేష్, జెల్ల జగన్నాథం, దొర్నాల చంద్రమౌళి, విగ్రహదాత ఎల్లారెడ్డి, దేవాలయ కమిటీ సబ్యులు కృష్ణరావు, దయాకర్‌రెడ్డి, పురుషోత్తం, రఘువీర్, రవీందర్‌సింగ్, లక్ష్మి, పద్మజ, లక్ష్మీనారాయణ, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

చైల్డ్ సురక్ష పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ఉప్పల్, అక్టోబరు 28 ప్రభాతవార్త : ఉప్పల్ బీరప్పగడ్డ వెస్ట్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం చైల్డ్ సురక్ష పౌండేషన్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చైల్డ్ సురక్ష పౌండేషన డైరెక్టర్ మేధ సందీప్, ఎం.సంజయ్, బి.రాంచందర్, వి.శశి, అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు లక్ష్మినారాయణ, నాగరాజు, అధ్యక్షులు రాచకొండ శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని సూచించారు. పేదలకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. అనంతరం పలువురు ఉచిత దంత పరీక్షలతోపాటు, కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సంస్థ ప్రతినిధులు, కాలనీ నేతలు పాల్గొన్నారు.

మార్కండేయ ఆలయం అభివృద్ధికి కృషి : పరమేశ్వర్‌రెడ్డి

రామంతాపూర్‌లో మార్కండేయ ఆలయం ముఖ ద్వారం భూమిపూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, అక్టోబరు 28 ప్రభాతవార్త : రామంతాపూర్‌లోని మార్కండేయ ఆలయం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం రామంతాపూర్ డీమార్ట్ వద్ద మార్కండేయ ఆలయం ముఖ ద్వారాన్ని ఆయన భూమి పూజ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎం.పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయానికి వచ్చే దారిలో కమాన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, కమాన్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ ఆలయ కమిటి అధ్యక్షుడు చిక్క సత్యనారాయణ, పధాన కార్యదర్శి గుండ్ల రవికుమార్, కోశాధికారి గజం మురళీ, చైర్మన్ జన్ను వెంకటయ్య, సలహాదారులు రామనర్సయ్య, కాంగ్రెస్ పార్టీ నేతలు తౌఫిక్, రఫీక్, వల్లపు శ్రీకాంత్‌యాదవ్, ఉపేందర్‌రెడ్డి, నామ్ రాజిరెడ్డి, గరి సుధాకర్, పూస సత్యనారాయణ, సందీప్, భాస్కర్, సతీష్‌గౌడ్, జిల్లు, సాయి యాదవ్, శోభ, సంధ్యరాణి, అంభిక, గాయత్రి, నయిమ్, అరుణ్, సాయి, సభ్యులు గుర్రం రఘు, రాపోలు బిక్షమయ్య, వర్కల స్వామి, పెంటయ్య, ఆలే రమేష్, శేఖర్, వీరేశం, కృష్ణమూర్తి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరానగర్‌లో వైభవంగా నల్లపోచమ్మ తల్లి విగ్రహావిష్కరణ

నాచారం, అక్టోబర్ 28 ప్రభాతవార్త: నాచారం ఇందిరా నగర్‌లో గల శ్రీశ్రీ నల్లపోచమ్మ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ మహోత్సవ వేడుకకు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యేలు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, బేతి సుభాష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల నర్సింగ్‌రావు ఆద్వర్యంలో సుమారు 600 మంది భక్తులు, ప్రజలకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతగాని గోపాల్ గౌడ్, చంద్రమౌళి, రాజి రెడ్డి, రాగిరి మోహన్‌రెడ్డి, ప్రకాష్, గోపి, శ్రీధర్‌రెడ్డి, రవీందర్ రెడ్డి తధితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురికి లక్ష్మారెడ్డి పరామర్శ

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, అక్టోబరు 28 ప్రభాతవార్త : అనారోగ్యంతో బాధపడుతున్న ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలువురికి సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. చర్లపల్లి రెడ్డికాలనీకి చెందిన సురేందర్‌రెడ్డి తండ్రి రాంరెడ్డితోపాటు, చర్లపల్లికి చెందిన ఈగ బిక్షపతిని సోమవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పార్టీ నేత మహేష్‌గౌడ్‌తో కలిసి పరామర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరారు. వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

మల్కాజిగిరి పార్లమెంట్ టిడిపి కన్వీనర్‌గా అశోక్‌కుమార్‌గౌడ్

ఉప్పల్, అక్టోబరు 28 ప్రభాతవార్త : మల్కాజిగిరి పార్లమెంట్ టిడిపి అడ్‌హక్ కమిటి కన్వీనర్‌గా ఉప్పల్‌కు చెందిన టిడిపి సీనియర్ నేత కందికంటి అశోక్ కుమార్‌గౌడ్ నియమితులైయ్యారు. ఈ మేరకు సోమవారం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పార్టీ మాజీ అధ్యక్షుడు బక్కని నరసింహులు ఆదేశాలు జారీ చేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు విజయవంతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అశోక్‌కుమార్‌గౌడ్ తెలిపారు. తనపై నమ్మకంతో పార్టీ బాధ్యతలు అప్పగించారని, పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద భీమా ఉందని, ఉచిత విద్య, వివిధ శిక్షణలు ఇస్తున్నారని ఆయన తెలిపారు.

ఉత్సవాలు సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి

-కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి

బొడ్రాయి ఉత్సవాలలో పాల్గొన్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి తదితరులు

మలక్‌పేట్ అక్టోబరు28,ప్రభాతవార్త : ఉత్సవాలు సంస్కృతి ,సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ముసారంబాగ్ బొడ్రాయి పోత లింగన్న స్వామివారి ఐదవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బొడ్రాయి ఉత్సవాలలో కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఉత్సవాలను ప్రజలు కలిసిమెలిసి శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. బొడ్రాయి ప్రతిష్టించడంతో స్థానిక బస్తీవాసులకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీవాసులు వీరేశం, యాదగిరి సురేందర్, అజయ్ ప్రకాష్, నరహరి, బల్వంత్, ధన్ రాజ్, పవి కుమార్, భరత్, హరీష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

జలమండలి కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కరించాలి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న పోల్కం శ్రీనివాస్ ,తదితరులు

మలక్‌పేట అక్టోబరు28,ప్రభాతవార్త : జలమండలి కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఓబిసి సెల్ సీనియర్ జనరల్ సెక్రెటరీ పోల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. జలమండలి కాంట్రాక్టర్ల సమస్యలను పరీక్షించాలని కోరుతూ పొల్కం శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జలమండలిలో మాజీ మంత్రి కెటిఆర్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన విధానాన్ని పొడిగించకుండా నిలిపివేయాలని ,పాత విధానాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. జలమండలి అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని ఆరోపించారు. జలమండలిలో కాంట్రాక్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయంలో ,చీఫ్ సెక్రెటరీ ఎంఎయుడి ప్రిన్సిపల్ సెక్రటరీల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో జలమండలి ఎండి అశోక్ రెడ్డి కార్యాలయం వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

ఎరుకలను నాంచారమ్మ బస్తీ వాసులకు డబల్‌బెడ్‌రూమ్ ఇల్లు కేటాయించాలి

బస్తీ వాసులతో మాట్లాడుతున్న మధుయాష్కీ గౌడ్

ఎల్.బి.నగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: నాగోల్ డివిజన్ ఎరుకల నాంచారమ్మ బస్తీలోని డబల్‌బెడ్‌రూమ్ ఇళ్లలో ఖాళీగా ఉన్న ఇళ్లను స్థానికంగా నివాసం ఉంటున్న తమకు కేటాయించాలని మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు బుడ్డ సత్యనారాయణ ఆధ్వర్యంలో పలువురు మహిళలు సోమవారం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గత 15 సంవత్సరాలకు పైగా తాము ఎరుకల నాంచారమ్మ బస్తీలో నివాసం ఉంటున్నామని, తమకు ఇక్కడే అన్ని రకాల సర్టిఫికెట్లు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం ఇళ్లను కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 288 ఇల్లు నిర్మించగా దాదాపు 25 ఇళ్లను ఇప్పటికే కేటాయించారని, మిగిలిన ఇళ్లను తమకు కేటాయించాలని కోరారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులతో మాట్లాడిన మధుయాష్కీగౌడ్ స్థానికంగా ఉన్న వారందరినీ గుర్తించి వారికే ఇళ్లు దక్కేలా లిస్టు రెడీ చేయాలని సూచించారు. ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపును ప్రారంభించగానే స్థానికంగా ఉన్న వారికి కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని రెవెన్యూ అధికారులకు వినతి

రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఎల్.బి.నగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: కబ్జాకు గురవుతున్న కుంటను కాపాడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. సిపిఐ సరూర్‌నగర్

ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డిని కలిసిన కొలన్ హన్మంత్‌రెడ్డి

మహేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న హన్మంత్‌రెడ్డి

పేట్ బషీరాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసనమండలి చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డిని సోమవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 129 డివిజన్‌లోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, వెంకటేష్, రజాక్, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాసాని వీరేశంను కలిసిన ఆత్మకూరు నేతాజీ యువజన మండలి సభ్యులు

వీరేశంను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సభ్యులు

నిజాంపేట్, అక్టోబర్ 28, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన కాసాని వీరేష్ ముదిరాజ్‌ను నేతాజీ యువజన మండలి సభ్యులు హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సత్కరించారు. ఎన్‌వైఎం ఆధ్వర్యంలో నిర్వహించే కబడ్డీ క్రీడలకు, క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వీరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వైఎం మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్‌గౌడ్, దొంతర బోయిన భాస్కర్, సభ్యులు ఎలగందుల మహేస్, పలారం బండి మధు, మాటూరి గణేష్, యాస సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించేందుకే పదవులు

-టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు సాయిబాబా

ముషీరాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త: పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించేందుకే కాంగ్రెస్ తమ పార్టీ వారిని పక్కకు పెట్టి, కొత్తగా పార్టీలో చేరిన వారికి పదవులు కట్టబెడుతున్నారని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆరోపించారు. సోమవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ ఇతర పార్టీల నుండి కొత్తగా పార్టీలో చేర్చుకుని వారికి పబ్లిక్ కమీషన్ ఛైర్మన్‌గా, చీఫ్ విప్‌గా, ప్రభుత్వ సలహాదారుగా పదవులు కట్టబెట్టటం చూస్తూ ఉంటే కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన శాసన సభ్యులు సమర్థులు కారా అనే అనుమానం వస్తోందన్నారు. న్యాయస్థానాల సూచనలు కూడా పట్టించుకోకుండా రాజకీయ లబ్ధికోసం పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ పార్టీకి త్వరలో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, బి.రాజు పాల్గొన్నారు.

లిడ్‌క్యాప్ సంస్థను సిఎం రేవంత్‌రెడ్డి కాపాడాలి

సమావేశంలో అభివాదం చేస్తున్న మాదిగ సంఘాల నేతలు

సైఫాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త: చర్మకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న లీడ్‌క్యాప్ సంస్థ అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని లీడ్‌క్యాప్‌ను సిఎం రేవంత్‌రెడ్డి సందర్శించి అభివృద్ధి చేయాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి దేవని సతీష్‌మాదిగ విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, వివిధ జిల్లాల్లో కోట్లాది రూపాయల విలువగల ఆస్తులను రక్షించాలని ఆయన కోరారు. తెలంగాణ మాదిగ చర్మకారుల రాష్ట్ర సంఘాల జెఎసి ఆధ్వర్యంలో సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం లీడ్‌క్యాప్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా మూసివేసేందుకు ప్రయత్నించిందని ఆయన ఆరోపించారు. సిఎం లీడ్‌క్యాప్ పునరుద్ధరించేందుకు తగినన్ని నిధులు కేటాయించాలని, లీడ్‌క్యాప్‌కు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, పాలక మండలిని నియమించాలని, అభివృద్ధికి 2 వేల కోట్లు కేటాయించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఉమ్మడి పది జిల్లాల చర్మకారులకు లీడ్‌క్యాప్ ద్వారా శిక్షణ పొందిన వారిని లెదర్ పరిశ్రమలో నియమించాలని ఆచప విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి జెఎసి కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా పలు సంఘాల నాయకులు చింత స్వామి, మేరి కుమారిమాదిగ, విజయ్ ఆర్య, జన్ను జకరయ్య, సంగీతపు రాజలింగం, నల్లబాబు, పోకల కిరణ్‌మాదిగ, పాలడుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ట్రూప్‌బజార్ టిఎస్‌డిపిసిఎల్ ఎ.డి.ఇ గా శీరిష

అఫ్జల్‌గంజ్,అక్టోబర్ 28,ప్రభాతవార్త :

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించాలంటే వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులను చెల్లించాలని ట్రాన్స్‌కో ట్రూప్‌బజార్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా పదవి భాద్యతలు చేపట్టిన శీరిష తెలిపారు .ట్రూప్‌బజార్ ఎడిఇ గా కొనసాగిన శ్రీనివాసు బదిలీ కావడంతో ఆయన స్థానంలో కార్పొరేట్ కార్యాలయం ఎడిఇ కొనసాగిన శీరిష ఎడిఇగా బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రూప్‌బజార్, పుత్లీబౌలి, సుల్తాన్‌బజార్ సెక్షన్ల పరిధిలోని వినియోగదారులు సకాలంలో తమ విద్యుత్ బిల్లులతోపాటు బకాయిలను చెల్లించాలని కోరారు. విద్యుత్ పరంగా ఎలాంటి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రధాన వ్యాపార కేంద్రాలైన కోఠి, సుల్తాన్ బజార్, బడిచౌడి, ట్రూప్‌బజార్ ప్రాంతాలల్లో అంతేకాకుండా దీపావళి పండుగను పురస్కరించుకుని వ్యాపారులకు, గృహ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు గాను ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

సదర్ సమ్మేళనం ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయం

బేగంపేట అక్టోబరు 28,ప్రభాతవార్త

సదర్ సమ్మేళనం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం సంతోషకరమని ,యాదవుల మద్దతు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లవేళలా ఉంటుందని కట్టెల శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేసారు. సోమవారం రాంగోపాల్‌పేట డివిజన్ పరిధి లోని కట్టెల శ్రీనివాస్ యాదవ్ నివాసంలో యాదవులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేఖరుల సమావేశంలో కట్టెల శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ...మాజీమంత్రి కేటీఆర్ బావమరిది ఇంట్లో పార్టీ జరుగుతున్న వార్త తెల్సుకుని పోలీసులు అక్కడికి విచారణకు వెళ్లారని, ఈ సమయంలో ఆ నియోజకవర్గానికి సంబంధంలేని ఎమ్మెల్యేలు అక్కడికి వెళ్లి పోలీసు విచారణను అడ్డుకోవడం సరైన చర్య కాదన్నారు. కేటీఆర్ ఇంకా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నట్లు భ్రమలో ఉన్నారని, అది తప్పు అని కట్టెల అన్నారు. హైడ్రాను కూడా బీఆర్ఎస్ రాజకీయం చేస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని మూసి సుందరీకరణ పేరుతో అభివృద్ధికి కృషి చేస్తుంటే బీఆర్ఎస్ అడ్డు కోవడం దుర్మార్గమన్నారు. గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేస్తామంటూ ప్రకటించి మోసం చేసిందన్నారు. హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీకి ఒక చరిత్ర ఉందని, అభివృద్ధిని అడ్డుకుంటే బీఆర్ఎస్ నేతలను ఇళ్ల నుంచి బయటకు రాకుండా అడ్డుకుంటామని కట్టెల హెచ్చరించారు. అంకిత భావంతో హైదరాబాద్ నగర అభివృద్ధికి పాటుపడతామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపైన బీఆర్ఎస్ నేతలు అవాకులు చవాకులు పేలితే తాము చూస్తూ ఊరుకోబోమని ఆయన ఘాటుగా హెచ్చరించారు. తెలంగాణా ఉద్యమ కారులను బీఆర్ఎస్ ఎలా మోసం చేసిందో ప్రజలు

ముఖ్యమంత్రి చిత్రపటానికి యాదవసేన ఆధ్వర్యంలో పాలాభిషేకం చేస్తున్న కట్టెల తదితరులు.

గుర్తించి వారికి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. పోలీసులు తమ విచారణను చేసుకోకుండా బీఆర్ఎస్ నేతలు అడ్డుపడటం దారుణమైన చర్య అన్నారు. రానున్న రోజుల్లో వారికి తగిన గుణపాఠం చెబుతామని కాంగ్రెస్ నాయకులు కట్టెల శ్రీనివాస్‌యాదవ్ హెచ్చరించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి వారు పాలాభిషేకం చేసారు. భవిష్యత్‌లో అంతర్జాతీయ యాదవ్ సమ్మేళనం ఏర్పాటుకు అడుగులు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్ గౌస్, యాదవ సేన ప్రతినిధులు నీలం శ్రీనివాస్ యాదవ్, పెండ్యం శ్రీనివాస్‌యాదవ్, మెరుగు శ్రీనివాస్‌యాదవ్, మల్లేష్ యాదవ్ ,డేగల శ్రీనివాస్‌యాదవ్, బోయిన కిషన్ యాదవ్, నాగుల శ్రీనివాస్ యాదవ్, హనుమంతరావు యాదవ్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

సెట్విన్ సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాల అండ : మంత్రి పొన్నం ప్రభాకర్

చార్మినార్,అక్టోబరు 28 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ సంస్థ అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పాతబస్తీ హైదరాబాద్ పురానీహవేలీలో ఉన్న సెట్విన్ సంస్థను సోమవారం ఆయన సందర్శించారు. అధునాతన వసతులతో రూపొందించిన సెట్విన్ సంస్థ చైర్మన్ నూతన కార్యాలయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, వాటిపురోగతి, ఇతర అంశాలను చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి, సెట్విన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణు గోపాల్ రావుతో కలిసి మంత్రి సమీక్షించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సంస్థ నిర్వహిస్తున్న శిక్షణ, ట్రాన్స్‌పోర్ట్, బ్రేడింగ్ ద్వారా ఆదాయాన్ని సమకూర్చే విధంగా తన వంతు సహకారం తప్పకుండ ఉంటుందని తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకులు కోసం 1978లో ఏర్పాటు చేసిన సెట్విన్ సంస్థను బలోపేతం చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన తెలియజేశారు. ప్రధానంగా జంట నగరాలతో పాటు సెట్విన్ మినీ బస్సు సర్వీసులను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కూడ విస్తరించే కార్యక్రమానికి తన శాఖ పరంగా అన్ని విధాలుగా సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. ఎలక్ట్రిక్ ఈ ఆటో సేవలను సెట్విన్ ద్వారా అందించటంతో పాటు మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పనకు సహకరిస్తామని ఆయన తెలియజేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్

సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కొత్తగా జహీరాబాద్, జడ్చెర్ల, హుస్నాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్ ప్రాంతాలలో ఐదు సెట్విన్ కేంద్రాలను ప్రారంభించనున్నామని, రాబోయే కాలంలో దాదాపు యాభై సెట్విన్ శిక్షణ సెంటర్లను నెల కొల్పనున్నామని తెలిపారు. సెట్విన్ సంస్థ ఎండి కె.వేణు గోపాల్ రావు మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను పరిష్కరించటానికి సెట్విన్ కృషి చేస్తున్నదని, ప్రతీ సంవత్సరం 25 నుంచి 30 వేల మంది యువతీ ,యువకులకు సెట్విన్ పలు కోర్సులలో శిక్షణ ఇస్తున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ఏఓ సురేష్ బాబు, మేనేజర్ అబ్దుల్ మొయిజ్‌తో పాటు సెట్విన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

పాతబస్తీ దూద్‌బౌలి,లలితాబాగ్,ముస్తాఫానగర్‌లకు బస్సులు పునరుద్ధలించాలి

చార్మినార్,అక్టోబరు 28 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలోని దూద్‌బౌలి, లలితాబాగ్, అరుంధతీ కాలనీ, ముస్తాఫానగర్, ఇందిరానగర్ ప్రాంతాలకు ఆర్‌టిసి బస్సులను తిరిగి పునరుద్ధరించాలని పాతనగరం వాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పాతనగరం దూద్‌బౌలి నుంచి ప్రతీ రోజు వేలాది మంది ప్రజలు పలురకాల పనుల మీదు నగరంలోని వివిధ ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటారు. వందలాది మంది విద్యార్థులు సిటీలోని పాఠశాలలలో చదువుచున్నారు. కాగా గతంలో దూద్‌బౌలి నుంచి సికింద్రాబాద్ వరకు 8డి, హయత్‌నగర్ వరు 72, కోఠి వరకు 73, సనత్ నగర్ వరకు 9 నెంబర్లు గల ఆర్టీసీ బస్సులు నడుస్తుండేవి. ప్రస్తుతం దూద్‌బౌలి నుంచి నగరంలోకి ఒక్క బస్ కూడ తిరగక పోవటంతో దూద్‌బౌలి ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. దూద్‌బౌలికి బస్సు సౌకర్యంలేనందును ప్రజలు పురానాపూల్, మూసాబౌలి వరకు నడుచుకుంటు వెళ్లి అక్కడ నుంచి బస్సులు ఎక్కి ప్రయాణం చేస్తున్నారు. బస్సులు లేనందున ఆటో వాలాలు ఎక్కువ డబ్బులు వసూళ్లు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఆర్టీసీ అధికారులకు బస్సులు వేయాలని పలు మార్లు వినతి చేసినప్పటికి ఫలితం లేకపోయిందని ప్రజలు తమ విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు. చార్మినార్ నుంచి తీగలకుంట, ముస్తాఫానగర్ ప్రాంతాలకు 70ఎ నెంబరు బస్సులు నడుస్తుండేవి, ఈప్రాంతాలకు కూడ ఆర్టీసీ బస్సులు నడవటం లేదు. ఉప్పుగూడ నుంచి దిల్‌షుక్‌నగర్‌కు 72బి, అరుంధతీ నగర్ నుంచి కోఠికి 75ఎ, లలితాబాగ్ నుంచి కోఠికి 67ఎల్ నెంబర్లు గల బస్సులు తిరుగుతుండేవి. ఈ బస్సులు నడిచే సమయంలో పాతనగరం ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండేది. ప్రస్తుతం పాతబస్తీకి ఈ నెంబర్లు గల బస్సులను నిలిపి వేయటంతో పాతబస్తీ వాసులు నానా అవస్థలు పడుతున్నారు. రాత్రి వేళల్లో ప్రజలు ఇండ్లకు చేరుకునే సమయంలో నానా అవస్థలు పడుతున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి హైదరాబాద్ పాతనగరంలోని పలు ప్రాంతాలకు నిలిపి వేసిన 8డి. 72, 73, 9, 70ఎ, 72బి, 75ఎ, 76ఎల్ నెంబర్లు గల ఆర్టీసీ బస్సులను తిరిగి పునరుద్ధరించి యధావిదిగా నడిపించాలని పాతబస్తీ ప్రజలు కోరుతున్నారు.

అమోయ్‌కుమార్ తీరుతో మాకు తీవ్ర అన్యాయం

-మధురానగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్

హైదరాబాద్,అక్టోబర్ 28,ప్రభాతవార్త:

అబ్దుల్లాపూర్ మెట్ మండలం తట్టిఅన్నాంలోని పలు సర్వేనెంబర్లలో 1980 లో వెలిసిన మధురానగర్ వెంచర్స్‌లో తాము ప్లాట్లు కొనుగోలు చేశామని తమ ప్లాట్లను మాజీ కలెక్టర్ అమయ్‌కుమార్ ఓబిల్డర్ కంపెనీపై పేరును మార్చి తమకు తీవ్ర అన్యాయం చేశారని మదురానర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఆరోపించారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సభ్యులు అంజనేయులు, సత్యనారాయణ మాట్లాడారు. మద్దిసత్యనారాయణ, బాలిరెడ్డి, అచ్చిరెడ్డి నుంచి జిపిఏ హోల్డర్ అయిన ఎంవీరంగాచారి ప్లాట్లు చేసి దశలవారీగా విక్రయించారని ఈప్లాట్లను తాము కొనుగోలు చేశామన్నారు. తమ వద్ద అన్ని డ్యాక్యుమెంట్లు ఉన్నాయని, తీరా ధరణి వచ్చిన తర్వాత తమ ప్లాట్లు ఉన్న భూమిని బిల్డర్స్ కంపెనీ పేరు అప్పటి కలెక్టర్ అమయ్‌కుమార్ మార్చి తమకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. కనీసం తమ డాక్యూమెంట్లను కూడా పరిశీలించకుండా ఏకపక్షంగా వ్యవహరించారని వివాదాస్పద ఈభూమనికి గుట్టుగా కట్టబడెట్టి వారి నుంచి పెద్దఎత్తున అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని ఆరోపించారు. కలెక్టర్ చర్యలు వల్ల ప్రస్తుతం ఆభూమిలోకి తాము వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటచర్ చుట్టూ ప్రైవేట్ సైన్యాన్ని మోహరించి భూమిలోకి ఎవరూ రాకుండా అడ్డుకుంటున్నారని ప్రస్తుత మంత్రి, మాజీ మంత్రి తాలూక అని చెప్పి తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.

తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగింత

తప్పిపోయిన బాలుడిని తల్లి తండ్రులకు అప్పగిస్తున్న ముషీరాబాద్ సీఐ రాంబాబు

ముషీరాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

ఆడుకుంటూ తప్పిపోయిన బాలుడిని ముషీరాబాద్ పోలీసులు కొద్ది గంటలలోనే తల్లి తండ్రులకు అప్పగించటంతో సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. ముషీరాబాద్ సీఐ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్‌కు చెందిన మహ్మద్ తాజుద్దీన్ కు తకీ అహ్మద్ (3) అనే బాబు ఉన్నాడు. తాజుద్దీన్ కుటుంబం భోలక్‌పూర్‌లో బంధువుల ఇంట్లో ఫంక్షన్ ఉండటంతో ఆదివారం భోలక్‌పూర్ వచ్చారు. ఆదివారం సాయంత్రం తకీ అహ్మద్ బయట ఆడుకుంటూ ఎటో వెళ్లిపోయాడు. తకీ అహ్మద్ కనిపించకపోవటంతో కంగారుపడిన కుటుంబసభ్యులు ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తాజుద్దీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు బాబు చిక్కడపల్లిలో రమాదేవి అనే మహిళ వద్ద ఉన్నట్లు గుర్తించారు. భోలక్‌పూర్‌లో ఏదో షాపింగ్‌కు వచ్చి వెళ్తున్న రమాదేవికి బాబు రోడ్డుపై ఒంటరిగా కనిపించటంతో తప్పిపోయాడని గ్రహించి, చుట్టుపక్కల విచారించినా ఫలితం లేకపోవటంతో ఇంటికి తీసుకువెళ్లిందని సమాచారం. సోమవారం ఉదయం రమాదేవి వద్ద నుండి బాబును తీసుకుని తల్లి తండ్రులకు అప్పగించారు. తప్పిపోయాడని కంగారు పడుతున్న కుటుంబసభ్యులు కొద్ది గంటల వ్యవధిలోనే తమ బాబును పోలీసులు అప్పగించటంతో ఆనందం వ్యక్తం చేశారు. బాబును రమాదేవి కావాలనే తీసుకువెళ్లిందా లేదా అనే కోణంలో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతిని కలిసిన ఆకునూరి మురళి

అత్తాపూర్ అక్టోబరు28, ప్రభాతవార్త :

రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్యని మర్యాద పూర్వకంగా కలిసారు. సోమవారం రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలోని ఉపకులపతి కార్యాలయంలో వీరి భేటి జరిగింది. రాష్ట్రంలోని విద్యారంగానికి సంబంధించిన వివిధ అంశాలపైన వీరిరువురూ చర్చలు జరిపారు.

విశ్వవిద్యాలయంలో విజిలెన్స్ అవేర్ నెస్ వీక్

విజిలెన్స్ అవేర్ నెస్ వారోత్సవాలలో భాగంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. ఉపకులపతి ఆల్దాస్ జానయ్య ఆధ్వర్యంలో భోదన, బోధనేతర సిబ్బంది, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, ఈ అవినీతి వ్యతిరేఖ ప్రతిజ్ఞ చేశారు.

ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

అత్తాపూర్ అక్టోబరు28,ప్రభాతవార్త : ఉపాధ్యాయులను సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిపియుఎస్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంత్ రావు, జిల్లా అధ్యక్షుడు ఖాశీ రావు, తపస్ మండల భాద్యులు బాలకృష్ణలు పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రగనగర్‌లో ఉపాధ్యాయులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ....మండల కేంద్రంలోని విద్యారంగ సమస్యలను ,ఉపాధ్యాయులు ఆర్థిక విషయాల పట్ల 4 డిఎల, పిఆర్‌సి అమలు చేయాలని అన్నారు. ఎన్నికల్లో ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్ని అమలు చేయాలని ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేయాలని పిఆర్‌సి కమిటీ నివేదికను వేగవంతం చేసి త్వరగా అమలు చేయాలన్నారు. లేనిచో మహా ధర్నాకు పిలపునిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

యువకుడి దారుణ హత్య

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

సోమవారం తెల్లవారు జామున ఓ యువకుడిని గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేసిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాలానగర్ సిఐ నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజ్ కుమార్ (21) హైదరాబాద్‌కు వలసి వచ్చి ఓ కంపెనీలో పనిచేస్తూ పంచశీల కాలనీలో నివాసం ఉంటున్నాడు. గుర్తు తెలియని దుండగలు రాజ్ కుమార్‌ను సమీపంలోని అటవి ప్రాంతంలోకి తీసుకెళ్లి గొంతు, వీపుపై కత్తితో పొడిచి హత్య చేశారు. స్థానికులు మృతదేహాన్ని గమనించి 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించారు. బాలానగర్ పోలీసలు సమాచారం అందుకుని వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోలీసులు పరిశీలించగా గొంతు, వీపుపై కత్తిపోట్లు ఉండడంతో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ ద్వారా ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ పేర్కొన్నారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోంది

-బిఆర్ఎస్ నేత రవీందర్‌యాదవ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజమెత్తారు. సీయం రేవంత్‌రెడ్డి హాయాంలో రాష్ట్రంలో అశాంతి, అభద్రత రాజ్యమేలుతుందని ఆయన మండిపడ్డారు. అన్యాయంగా ప్రతిపక్షాల గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుందన ఆయనను అడ్డుకునేందుకు కేసులతో భయపెట్టాడాన్ని ఆయన మీడయా ముఖ ంగా తీవ్రంగా ఖండించారు. తెలంగాణలో రేవంత్‌రెడ్డి అక్రమాలను బీఆర్ఎస్ అడ్డుకుని తీరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎక్కడ అక్రమ అరెస్టులు జరగలేదన్నారు. హైదరాబాద్‌లో ఏనాడు 144 సెక్షన్‌ను విధించలేదన్నారు. రేవంత్‌రెడ్డిపాలనలో ప్రస్తుతం 144 విధించారన్నారు. ఇదేనా ప్రజాపాలనా అని ప్రశ్నించారు. ఆంక్షలతో నిర్బదించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పోలీసులను, వారి భార్యలను రోడ్డు ఎక్కేలా చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందని ఆయన ఎద్దేవా చేశారు. సచివాలయంలో సెక్యూరిటీ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని తొలగించటం అన్యాయమన్నారు. కనీసం వాట్సప్ కూడా స్వేచ్ఛగా ఉపయోగించే పరిస్థితి లేకుండా ఆంక్షలు పెట్టడాన్ని ఆయన తప్పుబట్టారు. ప్రజాపాలనని గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్‌పార్టీకి, స్వేచ్ఛ లేకపోవడమే ప్రజాపాలనా అంటూ ప్రశ్నలు సంధించారు. ప్రతి రంగాన్ని రేవంత్‌రెడ్డి దెబ్బతీశారన్నారు. దేశంలోనే నెంబరు 1 గా ఉన్న తెలంగాణను సర్వనాశనం చేసేలా నియంత పోకడలు అవలంభిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. ప్రజలు తిరగబడి తరిమే పరిస్థితులు కొనితెచ్చుకుంటున్నారని ఆయన హెచ్చరించారు.

ఆర్ఎంసి ప్లాంట్లను తొలగించాలని ఎమ్మెల్యేకు వినతి

లైన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ సస్పెన్షన్ వెనక్కి తీసుకోవాలి : బీచ్‌పల్లి

కంటోన్మెంట్ ట్రాన్స్‌కో ఢీఈ సుబ్బారెడ్డిని ఘెరవ్ చేస్తున్న ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ సంఘాల నేతలు బీచ్‌పల్లి, మేడి రమేశ్ తదితరులు

కంటోన్మెంట్,అక్టోబర్ 28 ప్రభాతవార్త: కంటోన్మెంట్ లాల్ బజార్‌లో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బి.ప్రసాద్‌పై పెట్టిన అక్రమ సస్పెషన్ ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎసోమవారం కంటోన్మెంట్ ఢీఈ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన చేశారు. ఈ నెల 19వ తేదీన లైన్ ఇన్‌స్పెక్టర్ బి. ప్రసాద్, లైన్‌మెన్ రాము అనే ఇద్దరు ఉద్యోగులు గొడవపడి ప్లాస్టిక్ కుర్చీలతో కొట్టుకున్నారు. ఇరువురికి గాయాలు కాగా ప్రసాద్ ఎల్.ఐ.ప్రసాద్‌పై లైన్ మెన్ రాము తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే ఇరువురిపై విద్యుత్ శాఖ చర్యలు తీసుకోకుండా లైన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌ను ఈ నెల 26వ తేదీన సస్పెండ్ చేస్తున్నట్లు డిఈ కంటోన్మెంట్ ఢీఈ సుబ్బారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో స్పందించిన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ,ఎస్టీ, ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.బీచ్‌పల్లి, రాష్ట్ర కార్యదర్శి మేడి రమేశ్, అసోసియేషన్ నాయకులు క్రిష్ణ,నర్సింగరావ్, చంద్రయ్య, రవిందర్, సుధాకర్, రాం చందర్ నాయక్, హన్మంత్‌లతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ డివిజన్ల లోని వివిధ సబ్ స్టేషన్లలో పనిచేస్తున్న ఏఈలు, ఫోర్‌మెన్లు, లైన్‌మెన్లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు ధర్నానిర్వహించారు. ఢీఈ సుబ్బారెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినానదాలు చేశారు. ఎల్.ఐ. ప్రసాద్ సస్పెండ్‌ను వెనక్కి తీసుకొని అతనికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని రాష్ట్ర నాయకులు బీచ్‌పల్లి, మేడి రమేశ్‌లు హెచ్చరించారు.

సీనియర్ సిటిజన్స్‌కు అండగా ఉంటా : ఎమ్మెల్యే తలసాని

ఎమ్మెల్యే తలసానిని సన్మానిస్తున్న సీనియర్ సిటిజన్స్

కంటోన్మెంట్,అక్టోబర్ 28 ప్రభాతవార్త: సీనియర్ సిటిజన్స్ అన్ని విధాలుగా అండగా ఉంటానని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. ఎస్. ఆర్.నగర్ ఎసీనియర్ సిటీజన్స్ కౌన్సిల్ నూతన కమిటీ ఎసోమవారం మారేడ్‌పల్లిలోని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిసి తలసానికి నూతన కార్యవర్గం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ కార్పోరేటర్ కొలను లక్ష్మిబాల్ రెడ్డి, మాజీ కార్పోరేటర్ శేషుకుమారి, కౌన్సిల్ నూతన అధ్యక్షులు బి.పి.దూబే, ఉపాధ్యక్షులు అనంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ దేవ్ గౌడ్, కోశాధికారి యాదగిరి, ప్రతినిధులు శంకర్, పార్థ సారథి, మాణిక్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : కొంతం దీపిక

జిహెచ్ఎంసి ఇంజనీర్లతో సమావేశమైన కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

అడ్డగుట్ట,అక్టోబర్ 28 ప్రభాతవార్త: మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కార్పోరేటర్ కొంతం దీపిక జిహెచ్ఎంసి ఇంజనీర్లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె అభివృద్ధి పనులపై ఇంజనీర్లతో సమావేశమైయ్యారు. ఈ కార్యక్రమంలో ఢీఈ అంజనేయులు, ఏఈ చంద్రశేఖర్,హరి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిషనర్‌గా సాబేర్ అలీ బాధ్యతలు

కమిషనర్ సాబేర్ అలీని శాలువాతో సత్కరిస్తున్న మేయర్ నీలాగోపాల్ రెడ్డి

నిజాంపేట్, అక్టోబర్ 28, ప్రభాతవార్త

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమీషనర్ సాబేర్ అలీ సోమవారం మేయర్ కోలన్ నీలాగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ నూతన కమీషనర్‌ని శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పవన్ కుమార్, అధికారులు దాసయ్య, సుకృత తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్సులను సద్వినియోగం చేసుకోవాలి : మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి

బస్సును ప్రారంభిస్తున్న మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి

జీడిమెట్ల, అక్టోబర్ 28, ప్రభాతవార్త

రాజీవ్ గృహకల్ప సూరారం కాలనీ నుంచి బాలానగర్ రూట్‌లో నూతన బస్సును సోమవారం మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, కార్పొరేటర్‌ల కృషితో జీడిమెట్ల డిపో ఒక బస్సు ప్రతిరోజు రాజీవ్ గృహకల్ప నుంచి వీలైనన్ని ట్రిప్పులు తిరుగుతుందని అన్నారు. అందరు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు, సంక్షమ సంఘ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పేదల బస్తీలలోని సమస్యలు వెంటనే పరిష్కరించాలి : సీతారాం

నార్సింగి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :

మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పేదల బస్తీలలో ఏళ్ల తరబడి తిష్ట వేసిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిఆర్ఎస్ అధ్యక్షులు ధూళిపాళ సీతారాం డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని నెమలీనగర్, ఇందిరమ్మ కాలనీల్లో బిఆర్ఎస్ నాయకులు పర్యటించి అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిశీలించారు. మా కాలనీలు ఏర్పడి దశాబ్ద కాలం అవుతున్నా ఇక్కడ మౌళిక వసుతులు ఏర్పాటు చేయంలో కూడా పాలకులు విఫలమయ్యారని, మేము అన్ని రకాల పన్నులు చెల్లిస్తున్నా మా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపడం లేదని స్థానికులు బిఆర్ఎస్ నాయకుల దృష్టికి తీసుకు వచ్చారు. మంచినీటి సౌకర్యం లేదని, చెత్త ఎత్తడంలో అశ్రద్ధ చేస్తున్నారని, ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంటు వైర్లు వేలాడుతున్నాయని, రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అనేకమార్లు మా ఇబ్బందులను మున్సిపల్ కమీషనర్‌కు విన్నవించినా, పత్రికలలో మా గోడుకు సంబంధించిన కథనాలు వచ్చినా ఎవరూ పట్టించుకోవడం లేదని, స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు సత్వర వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానా మూతపడిపోయిందని, పేరుకుపోయిన చెత్తతో స్థానిక ప్రజ

మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెమలీనగర్ కాలనీలో ప్రజల సమస్యలు పరిశీలిస్తున్న బిఆర్ఎస్ నాయకుల దృశ్యం

లు అనారోగ్యంతో అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. భవనాలు శిథిలావస్థకు చేరుకొన్న అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడం లేదన్నారు. ఈ ప్రాంతంలోని పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను మున్సిపల్ కమీషనర్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కంబగళ్ల ధన్‌రాజ్, కౌన్సిలర్ నవీన్, మల్లేష్, ప్రకాశ్, అందే లక్ష్మణ్ రావ్, రామసుబ్బారెడ్డి, ఉపేంద్రనాథ్‌రెడ్డి, ఖలీమ్, ఆరిఫ్, శ్రీకాంత్, దిలీప్, భానుచందర్, లక్ష్మయ్య, కిరణ్, శ్రీధర్, బాలాజీ దతితరులు పాల్గొన్నారు.

జీవన వాస్తవ సంఘటనల సమాహారమే జేబు చెప్పిన ఊసులు

-ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

రవీంద్రభారతి, అక్టోబరు 28 ప్రభాతవార్త :

జేబులో డబ్బులు ఎవరికోసం ఖర్చుపెట్టినా మన అవసరాల కోసం కొంత జాగ్రత్త చేసుకోవాలి.. దాచుకున్న డబ్బు చివరదశలో ధైర్యాన్నిచ్చి ఆసరాగా నిలుస్తుంది.. మన ఖర్చుల్ని, తొందరపాటుతనాన్ని ఆపులేకాదు వేసుకున్న చొక్కాజేబులు కూడా ప్రశ్నిస్తుంటాయి.. ఆ జేబు చెప్పే నిజాలు మన జీవితాలను సక్రమంగా నడుచుకోమని ప్రేరేపిస్తూ మనిషి ఎలా బ్రతకాలో, ఎలా బ్రతకకూడదో చెప్పే వాస్తవ సంఘటనల సమాహారమే సందేశాత్మక జేబు చెప్పిన ఊసులు నాటక ఇతివృత్తంగా సాగిందని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, రసరంజని అధ్యక్షుడు డా. కె.వి.రమణాచారి తెలిపారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసరంజని ఆధ్వర్యంలో ప్రతీనెలా నాటకం.. ప్రేక్షకుడికి వినోదం.. నటుడుకి ఆనందం, అదే మాబాట మాటనే నినాదంతో నిర్వహిస్తున్న నాటక ప్రదర్శనలో భాగంగా సోమవారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో సిరి

జేబు చెప్పిన ఊసులు నాటకంలో దృశ్యం

మువ్వ కల్చరల్స్ హైదరాబాద్ సమర్పణ, స్నిగ్ధ రచన, మంజునాథ దర్శకత్వంలో మాధవరావుగా బాషా, జేబుగా మురళి, అచ్యుతరామయ్యగా భాస్కర్, సురేష్‌గా ప్రశాంత్, వెంకట్రావుగా కృష్ణమోహన్, లక్ష్మిగా శ్రీదేవిలు అద్భుతంగా వారి పాత్రల్లో జీవించి పోషించిన జేబు చెప్పిన ఊసులు నాటకం అశేషసంఖ్యలో విచ్చేసిన నాటకప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకుల ప్రశంసలందుకొంది.

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించాలి : ట్రాఫిక్ ఎసిపి శంకర్ రాజు

ఆటో డ్రైవర్లతో సమావేశమైన ట్రాఫిక్ ఏసిపి శంకర్ నాయక్ తదితరులు

కంటోన్మెంట్,అక్టోబర్ 28 ప్రభాతవార్త: ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా సూత్రాలను పాటిస్తూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి యూనిఫారం ధరించి ఉండాలని నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసిపి జి.శంకర్‌రాజు సూచించారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఆటో డ్రైవర్లతో ఆయన సమావేశమై పలు సూచనలు ఇచ్చారు. ప్రయాణికులతో సత్ప్రవర్తన కలిగి ఉండాలని, అధిక ఛార్జీలు వసూల్ చేరాదని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు.

సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : టీ.ఎన్.

కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నేత టీ.ఎన్.శ్రీనివాస్ తదితరులు

కంటోన్మెంట్,అక్టోబర్ 28 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు 2వ వార్డులోని అన్నా నగర్, రసూల్ పురా, ఇందిరమ్మ నగర్ పరిసర ప్రాంతాల్లో రోడ్లు,డ్రైనేజీలు అస్తవ్యస్థంగా ఉన్నాయని వాటికి తక్షణమ మరమ్మత్తులు చేపట్టాలని సోమవారం బోయిన్‌పల్లి మాజీ మార్కెట్ టీ.ఎన్.శ్రీనివాస్, కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీ.ఎన్.మాట్లాడుతూ 2వ వార్డులోని వివిధ ప్రాంతాల్లో రోడ్లు,డ్రైనేజీ వంటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిఈఓ దృష్టికి తెచ్చినట్లు ఆయన తెలిపారు. వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని సిఈఓ హామీ ఇచ్చినట్లు అయన తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దేవులపల్లి శ్రీను, పనస సంతోష్, కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

'తెలంగాణ ప్రజా రాజ్యం పార్టీ' అవిర్భావం

-పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్

సమావేశంలో మాట్లాడుతున్న జలుకర రవికుమార్

సైఫాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త:

దేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా తమ పార్టీ అవతరించబోతున్నదని తెలంగాణ ప్రజా రాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్ చెప్పారు. అధికారం కోసం ఇతర రాజకీయ పార్టీల నాయకులను ప్రలోభాలకు గురిచేసి ఎంతకైనా దిగజారుతున్నారని, ఇలాంటి వాటికి తమ పార్టీ వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 'తెలంగాణ ప్రజా రాజ్యం పార్టీ' అవిర్భావం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పార్టీలు యువతను మంచి మార్గం వైపు నడిపించడంలో విఫలం చెందాయని, మత్తు పదార్థాలకు, మద్యంకు బానిసులుగా మార్చివేశాయని, తమ పార్టీ యువతను రాజకీయాల వైపు రాణించేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తుందని రవికుమార్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను మరిచిపోయిందని, ఇందుకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామన్నారు. తప్పుడు హామీలతో కాలం వెళ్ళదీస్తున్న పాలకులకు ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని ఆయన హెచ్చరించారు. నవంబరు 2వ వారం నగర నడిబొడ్డున ఎల్‌బి స్టేడియంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ సభలో తమ పార్టీ విధి విధానాలను, లక్ష్యాలను, నూతన కమిటీని ప్రకటిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీని అన్ని జిల్లాల్లో బలోపేతం చేస్తామని, తమ పార్టీ విధానాలు, లక్ష్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లి వచ్చే అసెంబ్లీ ఎన్నికలు 2028లో ఎన్నికల బరిలో ఉంటామన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు దాసరి శ్యామ్‌రావు, నరేందర్, బి.రవికుమార్, రత్నరాజ్, శైలేష్, రమేష్, జ్ఞానేందర్ తదితరులు పాల్గొన్నారు.

20మంది లబ్ధిదారులకు సిట్రయెన్ సి3 ఈ వెహికల్స్

- శాంక్షన్ లెటర్లను అందజేసిన ఎస్‌బిఐ బ్యాంకు ఉన్నతాధికారులు..

లబ్ధిదారులకు ఎలక్ట్రికల్ వెహికల్ తాళాలు అందజేస్తున్న సైబరాబాద్ ఏఓ రోహిత్ కుమార్

మియాపూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త

దళిత ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సంస్థ ప్లాట్ఫామ్ ద్వారా వెహికల్ యజమానిగా అవకాశం పొంది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో సిట్రాయెన్ సి3 అనే ఎలక్ట్రికల్ కారును 20 మంది లబ్ధిదారులకు బ్యాంకు ద్వారా సాంక్షన్ అయిన ఆర్డర్ కాపీలను సోమవారం డిప్యూటీ జనరల్ మేనేజర్, సైబరాబాద్ ఏఓ రోహిత్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడానికి ఎలక్ట్రికల్ వాహనాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. సమాజహితంగా కాలుష్యాన్ని నివారిస్తూ, నడుస్తున్న ఎలక్ట్రికల్ వెహికల్స్ పెంపొందించే దిశగా డిక్కి ద్వారా ఇంకా 100 వెహికల్స్‌ని వందమంది లబ్ధిదారులకు అందజేసేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్, రీజినల్ మేనేజర్, ఆర్‌బిఓ మాదాపూర్ వి.వెంకట నారాయణ, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, సైబరాబాద్ ఎస్‌సిఎం ఇసిసి వి.సోమశేఖర్, చీఫ్ మేనేజర్ సీఎం క్రెడిట్, ఆర్‌బిఓ మాదాపూర్ ఎ.ప్రవీణ్‌కుమార్, చీఫ్ మేనేజర్ శాంక్షన్ ఎస్ఎంఇసిసి సైబరాబాద్ ఏవో ఎ.అజయ్ రామ్ ప్రకాష్, నందగిరి హిల్స్ బ్రాంచ్ మేనేజర్ కె.చంద్రశేఖర్, డెస్క్ ఆఫీసర్, క్రెడిట్ ఆర్‌బిఓ మాదాపూర్ టి.వెంకట అభిషేక్, డిక్కీ స్టేట్ ప్రెసిడెంట్ తెలంగాణ చాప్టర్ అరుణ దాసరి, స్టేట్ కో ఆర్డినేటర్ తెలంగాణ చాప్టర్ నారాయణ దాసరి, కో ఆర్డినేటర్ మాదారం సుదర్శన్, ఓహెచ్ఎం లోజిస్టిక్స్ బిజినెస్ హెడ్ డి.రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

హాకా ఆధ్వర్యంలో దీపావళి టపాకాయలు విక్రయం

-ఎన్టీఆర్ స్టేడియంలో స్టాల్స్‌ను ప్రారంభించిన హాకా ఎండీ చంద్రశేఖర్‌రెడ్డి

ముషీరాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

హాకా ఆధ్వర్యంలో దీపావళి టపాయాల విక్రయాలు సోమవారం సాయంత్రం ప్రారంభం అయ్యాయి. లోయర్‌ట్యాంక్ బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను హాకా మేనేజింగ్ డైరెక్టర్ కే.చంద్రశేఖర్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 43 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ది హైదరాబాద్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ అసోసియేషన్ (హాకా) ద్వారా నాణ్యమైన దీపావళి టపాసులు కొనుగోలుదార్లకు అతి తక్కువ ధరలకే అందిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం కూడా అక్టోబర్ 28 నుండి 31 వరకు ఎన్టీఆర్ స్టేడియంలో పది స్టాల్స్ ఏర్పాటుచేసి, అనుభవజ్ఞులైన సిబ్బందితో అన్ని రకాల టపాకాయలు విక్రయిస్తున్నామని అన్నారు. వినియోగదారుల సేవే లక్ష్యంగా ఎక్కువ లాభాపేక్ష లేకుండా శివకాశీ నుండి తెప్పించిన వివిధ రకాలైన టపాకాయలను తక్కువ ధరలకు అందిస్తున్నామని పేర్కొన్నారు. విని

స్టాల్స్‌ను ప్రారంభిస్తున్న హాకా ఎండీ కే.చంద్రశేఖర్‌రెడ్డి

యోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పార్కింగ్ సౌకర్యం, అగ్నిమాపక కేంద్రం, పోలీస్ నియమ నిబంధనలకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ అవకాశాన్ని వినియోగదారులంతా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఎస్.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులంతా ఒక తాటిపైకి వస్తేనే హామీలు నెరవేరుతాయి

- రాష్ట్ర అధ్యక్షుడు దాసరి శ్రీశైలం

తార్నాక, అక్టోబర్ 28 ప్రభాతవార్త:

ఉద్యమకారులంతా ఒక తాటిపైకి వస్తేనే ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుతాయని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి శ్రీశైలం పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నిక ముందు ఉద్యమకారుల హామిలను నెరవేరుస్తామని ప్రకటించిన విధంగా నెరవేర్చాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి శ్రీశైలం ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. పలువురు ఉద్యమకారులు ఈ నెల 15 నుంచి ఆదిలాబాద్‌నుంచి పాదయాత్రతో సోమవారం ఒ.యూకు చేరుకున్నారు. వీరికి ఒ.యూలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీశైలం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది ప్రాణత్యాగం చేశారని, లాఠీ చార్జీలు, దాడులు, జైలు జీవితాల గడిపారని గుర్తు చేశారు. కోట్లాడి తెలంగాణ తెచ్చుకున్నామని అయితే బీఆర్ఎస్ పాలనలో ఉద్యమకారులకు న్యాయం జరుగలేదని ఆరోపించారు. ఇప్పుడున్న ప్రభుత్వం లోనైనా న్యాయం జరుగాలంటే ఉద్యమకారులందరు ఐక్యంగా ఉంటూ పోరాడతేనే హామిలు నెరవేరుతాయన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీకి డప్పులు కొట్టకుండా పాటలు పాడకుండా నిరసన తెలియజేస్తామన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులను, కళాకారులను, అమర వీరులను తక్షణమే ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్, పెందూరు మారుతి శివన్న, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ జాహిద్, మామిడి లక్ష్మణ్, శ్యాంసుందర్, పాలకొండ దత్తు, ఆత్రం వినోద్, దాసరి విలాస్, దుర్గం జగదీశ్వర్ పాల్గొన్నారు.

మున్సిపల్ ట్యాక్స్ తగ్గించాలని ఫిర్యాదు

జీడిమెట్ల, అక్టోబర్ 28, ప్రభాతవార్త

జిహెచ్ఎంసి కుత్బుల్లాపూర్ మున్సిపల్ ఆఫీస్‌లో టాక్స్ తగ్గించమని ఎస్ఆర్ నాయక్ నగర్ మాజీ ప్రెసిడెంట్ ఆలూరు వెంకట శేషయ్య చారి, జగతయ్య నాయక్ సీతమ్మ కుమారి తదితరులు కలిసి ప్రజావాణీలో ఫిర్యాదు చేశారు. గతంలో 96 రూపాయలు వచ్చిన మున్సిపల్ ట్యాక్, ఇప్పుడు 61000 రూపాయలు కట్టమని నోటీసు వచ్చిందని దీనిని పరిశీలించి తగ్గించాలని ఉపకమీషనర్‌ను కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

నిజాంపేట్, అక్టోబర్ 28, ప్రభాతవార్త

నేడు ఉదయం 11:30 నుండి 1 గంటల వరకు 33/11కేవీ వికాస్ సబ్‌స్టేషన్ నుండి 11కేవీ వోల్వో ఫీడర్‌లోని కౌసల్య కాలనీ, రేణుక ఎల్లమ్మ కాలనీ, కావ్య కాలనీ, సాయి అనురాగ్ కాలనీ, అలాగే 11కేవీ శ్రీ హోమ్స్ ఫీడర్‌లో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సాయి హో మ్స్ కాలనీలో విద్యుత్ సరఫరా ఉండదని బాచుపల్లి ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.

ముషిరాబాద్ ప్రాంతానికి హర్యానా నుండి తెచ్చిన గోలా మరియు శ్రీకృష్ణ పేరు గల దున్న పోతులతో ఎమ్మెల్యే ముఠా గోపాల్

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client Bobba China Satyanarayana, S/o. B. Kasiramana, R/o.42-746, S.P. Nagar, Moula-Ali, Hyderabad, lost the link document Sale Deed bearing No. 1447 of 1974 dated 29-06-1974 registered at SRO, Hyderabad East, in respect of property bearing Municipal Assessment No.28-20B, on piece of land admeasuring 657 sq. yds., situated at Moula-Ali, within the limits of Malkajgiri, the then Hyderabad East Taluk, executed by T.Lakshmi Perumallu and 2 others rep., by their GPA Holder T. Lakshmi Perumallu in favour of Boddu Venugopala Venkata Krishna Machara Raju and another. If any person/s found the said original document, please be handed over to the undersigned and on such handover he/she will be suitably rewarded.

Sd/-B. Sudarshan Reddy, Advocate
Flat No.402, Sai Bhavana Heights, Arunodaya Nagar, Nagole, Hyd–68.
Ph: 9441038189

ఇంట్లోనే మరణించిన కుమారుడు

-అంధకారంతో కనిపెట్టలేకపోయినా తల్లిదండ్రులు

- మానవత్వాన్ని చాటుకున్న నాగోల్ పోలీసులు

ఎల్.బి.నగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: కన్న కొడుకు కండ్ల ముందే చనిపోయిన అంధులైన తల్లిదండ్రులు కనిపెట్టలేకపోయారు. మూడు రోజుల క్రితం కొడుకు చనిపోయినప్పటికీ అదే ఇంట్లో ఉంటున్న కండ్లు లేని వృద్ధ దంపతులు కొడుకు కోసం ఇంట్లో నుంచి బయటికి రాకుండానే తపించి పోయారు. మూడు రోజుల తర్వాత మృతదేహం దుర్వాసన రావడంతో సమాచారం తెలిసిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మానవత్వాన్ని చాటుకున్నారు. ఇంతటి హృదయ కరమైన బాధ నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాగోల్ ఇన్స్పెక్టర్ సూర్యనాయక్ తన సిబ్బందితో అక్కడికి చేరుకొని మానవత్వాన్ని చాటుకున్నారు. ఇంత జరిగినా ఇంటి చుట్టుపక్కల వాళ్ళు ఎవరు కూడా స్పందించకపోవడం విచారకరం. కుమారుడు మృతి చెందిన విషయం తెలియక అంధకారంలో ఉండిపోయిన అంధ దంపతులను అక్కున చేర్చుకొని మానవత్వాన్ని చాటుకున్న నాగోలు సీఐ సూర్యనాయక్, పోలీసులను పలువురు అభినందించారు. ఇన్స్పెక్టర్ సూర్యనాయక్ తెలిపిన వివరాల ప్రకారం...నాగోలు డివిజన్ పరిధిలోని జైపురికాలనీ, బ్లైండ్స్ కాలనీలో నివాసం ఉండే రమణ (65), శాంతకుమారి(60)అనే వృద్ధ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు ప్రదీప్ తన కుటుంబ సబ్యులతో మరొక చోట ఉండడంతో చిన్న కుమారుడు ప్రమోద్(30)తో కలిసి వృద్ధ దంపతులు ఉంటున్నారు. చిన్న కుమారుడు ప్రమోద్‌కు వివాహమైనప్పటికీ గొడవల కారణంగా భార్య వదిలిపెట్టడంతో మద్యానికి బానిసయ్యాడు. మద్యానికి బానిస అయినప్పటికీ తల్లిదండ్రులకు మాత్రం తానే అండగా ఉంటు వారి ఆలనా పాలన చూసుకుంటున్నాడు.మద్యానికి బానిసైన ప్రమోదు మద్యం మత్తులో గత మూడు రోజుల క్రితం తన ఇంట్లోనే కింద పడిపోయి చనిపోయాడు. పడిపోయిన చోట తీవ్ర రక్తస్రావం జరిగింది. దీం